

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

మంగళవారం 24 జూన్ 2025 - పేజీలు 8


ఆరోగ్యకరమైన ఆహారం... ఇప్పుడిదే అందరి ఛాయిస్. మెనూలో మిల్లెట్స్‌కే అగ్రతాంబూలం... అందుకే నిన్నమొన్నటి వరకు పెద్ద రెస్టారెంట్లకే పరిమితమైన చిరు ధాన్యాల విందులు ప్రస్తుతం వీధుల్లోని చిన్న హెూటళ్లలోకీ వచ్చేశాయి.. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాలకు, పేద ప్రజలకు ఆహారంగా ముద్రపడిన 'చిరుధాన్యాలు' ఇప్పుడు నగరవాసుల ప్లేట్లలోకి ఆరోగ్యకరమైన ఎంపికగా ప్రవేశించాయి. జంక్‌ఫుడ్ తెచ్చిన ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు, పాతకాలపు ధాన్యాల వైపు ఆశగా చూస్తున్నారు. మట్టి బెడ్డల్లోంచి జన్మించే ఈ చిరు ధాన్యాలు.. మన నగరాల వీధుల్లోని అనేక హోటళ్లలో దర్శన మివ్వడం ఆరోగ్య విప్లవానికి సంకేతం.

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



# ఎక్కడ చూసినా చిరు విందులే..!







## ఆధునిక భోజనంలో మిళితమై - ఆరోగ్యకరమైన రుచులు

నగర జీవితం ఒత్తిడితో కూడుకున్నది. దీనికితోడు పిజ్జాలు, బర్గర్‌ల వంటి ఫాస్ట్‌ఫుడ్ వినియోగం అధికం కావడంతో మధుమేహం, ఊబకాయం, గుండెజబ్బులు వంటి దీర్ఘకాలిక సమస్యలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రజలు సహజసిద్ధమైన, పోషక విలువలున్న ఆహారం వైపు దృష్టిసారిస్తున్నారు. పొద్దున్నే టిఫిన్‌లోకి ఉప్మా.. మధ్యాహ్నం లంచ్‌లోకి కిచిడీ.. సాయంత్రం చిరుతిళ్లయినా, రాత్రి డిన్నర్ అయినా.. రొటీన్‌కి భిన్నంగా ఆలోచిస్తున్నారు ప్రజలు! భోజనంలోకి చిరుధాన్యాలను చేర్చుకుంటున్నారు. ప్రస్తుతం చిన్నస్థాయి పట్టణాలకు సైతం ఈ మిల్లెట్స్ సంస్కృతి పాకింది. ఒకప్పుడు మిల్లెట్స్ అంటే 'అబ్బా.. రుచి బాగోదు' అనే ఫిర్యాదువచ్చేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నూడిల్స్, దోశ, ఇడ్లీ, వడ, పకోడీ, బిర్యానీ... వంట ఏదైనా చిరుధాన్యాలను రుచిగా వండి వార్చేస్తున్నారు. 'అబ్బబ్బే.. వద్దు' అన్నవారే ఇప్పుడా రుచులకు ఫిదా అయ్యి లొట్టలేసుకుంటూ లాగించేస్తున్నారు.

**ఆధునిక భోజనంలో మిళితమై..**

కొర్రలు, సామలు, అరికెలు, ఊదలు, సజ్జలు, రాగులు, జొన్నలు.. ఆధునిక భోజనంలో మిళితమై తినేవారికి ఆరోగ్యాన్ని అందిస్తున్నాయి.తొలుత జంతికలు, చెకోడీలు, మురుకులు.. వంటి తినుబండారాలకు మిల్లెట్స్‌ను వాడటం మొదలుపెట్టినా, ఇప్పుడు భోజనంలో ఇవి ముఖ్య భాగమయ్యాయి. ఇన్‌స్టంట్ వంటకాల్లోనూ ఇవి కనిపిస్తున్నాయి. రెస్టారెంట్ మెనూల్లో రాగి ఇడ్లీ, మిల్లెట్స్ కిచిడీ సాధారణమైపోయింది. రాగి ముద్ద, నాటుకోడి కూరకున్న డిమాండ్ అంతా ఇంతా కాదు. గుంటూరు విజయవాడ, విశాఖ, తిరుపతి నగరాల్లో చిరుధాన్యాలతో అల్పాహారం అందించే వాహన రెస్టారెంట్లు క్రమేణా పెరుగుతున్నాయి. వినియోగదారుల **మిగతా 3వ పేజీలో**

# డబుల్ ఇంజిన్ సర్కారు ఎలా ఉంటుందో చూపించాం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక
సూర్య బ్యూరో

డబుల్ ఇంజిన్ సర్కారు అధికారంలో ఉంటే ఎలా ఉంటుందో చూపించామని సీఎం చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. అన్నీ చేసేశామని చెప్పట్లేదని, ఊహించిన దానికంటే ఎక్కువే చేశామని తెలిపారు. ఏడాది పాలన సందర్భంగా అమరావతిలో సోమవారం కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం పదవి తనకు కొత్తకాదని.. నాలుగుసార్లు సీఎం అయినట్లు గుర్తు చేశారు. ప్రతిసారీ సమర్థంగా పరిపాలించి సుపరిపాలన అందించా నన్నారు. "మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటాం. సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలి. వైకాపా ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. మూడు రాజధానుల నమూనాతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది. మూడు ముక్కలాటతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. పోలవరం పూర్తయితే రాష్ట్రానికి నీటి సమస్య సమసిపోతుంది. 2022-23కు నీతిఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. వైకాపా హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారు.

**అధికారంలోకి రాగానే వాటిపైనే సంతకం చేశా..**

అధికారంలోకి రాగానే నాలుగు సంతకాలు పెట్టాను. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. వైకాపా హయాంలో రెవెన్యూ రికార్డులను **మిగతా 3వ పేజీలో**








- ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఇదే జోరు కొనసాగిద్దాం
- స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పెట్టుకున్నాం
- ఘనంగా సుపరిపాలనలో తొలి అడుగు

## కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందించండి



**తెనాలి, మేజర్ న్యూస్ :** రైతులతో పాటు కౌలు రైతులకు కూడా పెట్టుబడి సాయం రూ. 20వేల ఇప్పించాలని కోరుతూ సోమవారం కొల్లిపర తహసీల్దార్ జి సిద్ధార్థ కు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కౌలు రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. 70 80 శాతంగా గల కవులు రైతులు ప్రభుత్వం ఇచ్చే సాయం పరిహారము బ్యాంకు రుణాలు అందక తీవ్రంగా నష్టపోతున్నారని వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం 2019 కౌలు చట్టాన్ని మార్పు చేయాలని వినసపత్రంలో తెలియజేసినట్లు ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి తెలిపారు. ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జొన్నలు కొనుగోలు కేంద్రాలు తెరిపించి రైతులును కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు. తహసీల్దార్ మాట్లాడుతూ కౌలు రైతులు కు సంబంధించిన సమాచారం తీసుకొని వారికి కార్డులు ఇప్పించేందుకు చర్యలు ప్రారంభించినట్లు తెలియజేశారు. దేవాలయ భూములు సాగు చేసుకుంటున్నా కవులు రైతులకు ఇబ్బంది లేకుండా తగిన ఆదేశాలు ఇవ్వటం జరిగిందని కొల్లిపర తహసీల్దార్ తెలిపారు. మిగిలిన విషయాలను జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి కోట చంద్రశేఖర రావు మురళి పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 76వ బలిదాన్ దివస్ కార్యక్రమం




**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని దుగ్గిరాల పోలింగ్ బూత్ అధ్యక్షులు చుండూరు ఉమామహేశ్వర రావు కొంగర జోగేంద్ర. ప్రసాద్ ల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 76వ బలిదాన్ దివస్ ను కార్యకర్తలతో కలిసి సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పి. గణేష్, టి. శ్రీధర్. కే. కృష్ణ,, పి.రాజారావు, సిహెచ్.వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాయుడమ్మ నేటి విద్యార్థులకు ఆదర్శనీయుడు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ప్రజల శాస్త్రవేత్త సుప్రసిద్ధ చర్మశాస్త్రజ్ఞులు పద్మశ్రీ డాక్టర్ అలవర్తి నాయుడు అమ్మ 46వ వర్ధంతి సభ సోమవారం ఉదయం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆచార్య ఈ బాల మోహన దాస్ సెమినార్ హాలులో జరిగింది డాక్టర్ ఎలవర్తి నాయుడు అమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ అధ్యక్షులు ఎడ్లపాటి రఘునాధ బాబు సభకు అధ్యక్షత వహించి మారుమూల గ్రామంలో జన్మించిన నాయుడమ్మ నేటి తరం శాస్త్రజ్ఞులకు ఆదర్శం అన్నారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం విద్యార్థులు ముఖ్యంగా సైన్స్ విద్యార్థులు నాయుడమ్మ అకౌంటిత దీక్షను పట్టుదలను విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఆచార్య కే గంగాధర్ రావు ప్రసంగిస్తూ స్వయంకృషితో ఎదిగి జాతీయస్థాయి శాస్త్రజ్ఞుడైన నాయుడమ్మ నేటి విద్యార్థులు అందరికీ ఆదర్శమన్నారు సి ఎస్ ఐ ఆర్ సి ఎల్ ఆర్ ఐ చెన్నై చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ స్వర్ణ వికాంత మాట్లాడుతూ అంటరాని పరిశ్రమని పరిశోధన అంశంగా తీసుకొని చర్మ పరిశ్రమకు అంతర్జాతీయ స్థాయిలో గౌరవం కలిగించిన గొప్ప శాస్త్రజ్ఞుడు నాయుడమ్మ ని కొనియాడారు ఇంకా కుమార్ పంప్ అధినేత కొత్త సుబ్రమణ్యం అరవింద్ తదితరులు పాల్గొన్నారు తొలుత డాక్టర్ అయిన వాళ్ళ మల్లేశ్వరరావు అతిథుల్ని వేదిక మీద కు ఆహ్వానించారు ముందుగా నాయుడమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలన భావించారు సభకు ముందు నాయుడు అమ్మ డాక్యుమెంటరీ షో ప్రదర్శించారు సభలో నాయుడు అమ్మ 40వ వర్ధంతి సామనీరును అధితులు ఆవిష్కరించారు ఫౌండేషన్ సెక్రటరీ ఎలవర్తి పవన్ కుమార్ వందన సమర్పణ చేశారు.

# సమస్యల పరిష్కారం కోసం కృషి చేయండి : డిప్యూటీ కమిషనర్లు వెల్లడి



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్**

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీలు రీ ఓపెన్ కాకుండా, ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దేశిత గడువులోగా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ ను అదనపు కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 23 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అదనపు కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలని, ఆయా అర్జీలను ర్యాండమ్ గా క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజల నుండి అందే అర్జీలు, ఫిర్యాదుల నమోదుకి ప్రతి విభాగంలో సూపరిండెంట్ ఆధ్వర్యంలో సిబ్బందిని కేటాయించి, ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా పట్టణ ప్రణాళిక విభాగం 19, ఇంజినీరింగ్ విభాగం 11, రెవెన్యూ విభాగం 12, ప్రజారోగ్య విభాగం 3, ఉపా సెల్ విభాగానికి సంబందించి 2 ఫిర్యాదులు మొత్తం 47 ఫిర్యాదులు అందాయన్నారు. పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి అందిన ఆర్జీలను విభాగాల వారిగా విబజించి, సంబంధిత విభాగాదిపతులకి పంపి సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాస రావు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, సిపి రాంబాబు, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

# జంట హత్యల కేసులో నిందితుల అరెస్ట్



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన జంట హత్య కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వృద్ధ మహిళల వద్ద నగదు, బంగారం పెద్ద ఎత్తున ఉంటాయని వాటిని దొంగిలించేందుకు వారిని హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెనాలి డీఎస్పీ బి జనార్ధనరావు సంఘటన వివరాలను వెల్లడించారు. పరిమి రోడ్డులో నివాసం ఉంటున్న వియ్యపురాళ్లు దాసరి రాజేశ్వరి(59), పీటా అంజమ్మ(70) ఈ నెల 19%ఖు% దారుణ హత్యకు గురయ్యారు. మృతులతో పరిచయమున్న పెరవలి కుసుమకుమారి ఇళ్ళ గోపీకృష్ణ, షేక్ అబ్దుల్ కలాంలతో కలిసి పథకం ప్రకారం ఈ హత్యలకు పాల్పడినట్లు వెల్లడించారు. మృతుల నివాసం ఉంటున్న క్రింద పోర్షన్ అద్దెకు కావాలని కుసుమకుమారి కోరింది. ఇంటిలోకి ప్రవేశించి నిందితులతో కలిసి విచక్షణారహితంగా కాటా రాయితో కొట్టి టవల్ తో గొంతు పిసికి చంపి వారి వద్ద ఉన్న బంగారు నగలతో ఉడాయించారు. మృతులచేతిలో రాయి, మరొకరి చేతిలో కర్రను ఉంచి పరస్పరం దాడి చేసుకోవడం వల్ల ఘటన జరిగినట్లు మభ్యపెట్టేందుకు ప్రయత్నించారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ జనార్ధనరావులు పరిశీలించారు. మృతుల ఇంటివద్దనున్న సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించినట్లు చెప్పారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించినట్లు చెప్పారు. నిందితులు హత్యకు ఉపయోగించిన ఆటోతో పాటు రూ. 34,500, బంగారు నాన్ తాడు, రోల్డ్ గోల్డ్ గాజులు, చేతి గ్లౌజులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ప్రధాన నిందితురాలు కుసుమకుమారి విచారణలో తన ఇంటి సమీపంలో మరో వృద్ధ మహిళను చంపి బంగారం దొంగిలించినట్లు అంగీకరించి ందన్నారు. మూడు రోజుల్లోనే జంటహత్యల కేసును ఛేదించిన త్రీ టౌన్ సీఐ రమేష్ బాబు, ఎస్ ఐ కరీముల్లా, సిబ్బంది మురళి, జైకర్, సురేష్ బాబు, కల్యాణి లను అభినందించారు. ఒంటరిగా నివసిస్తున్న వృద్ధ మహిళలు తెలిసిన వారైనా, అపరిచితులైన తమ వద్దకు వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ కోరారు. బంగారం ధరలు పెరిగిన నేపథ్యంలో వాటిని అపహరించేందుకు ప్రాణాలు సైతం తీస్తున్నారని చెప్పారు. ఇటీవల కాలంలో ఇటువంటి ఘటనలు పెరిగాయన్నారు. కావున వృద్ధులు తమ ఇళ్లకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, తెలిసినవారిని సరే అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# నిరుత్సాహపరిచిన కూటమి ఏడాది పాలన

### జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**


ఆంధ్రప్రదేశ్‌లో గత ఏడాది కూటమి పాలన రాష్ట్ర ప్రజలను నిరుత్సాహ పరిచిందని ,ఆంధ్రప్రదేశ్ ను అప్పుల ఊబిలో నెట్టిందని ,కేవలం సంవత్సర కాలంలో 1.6 లక్షల కోట్ల అప్పులు చేసిందని, విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15,480 కోట్ల రూపాయల అదనపు భారం విద్యుత్ వినియోగదారుల పైన మోపిందని, వేలాది బెల్ట్ షాపుల తో మద్యాంధ్రప్రదేశ్ గా మార్చిందని ,ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీభవ హామీలను ఏమాత్రం అమలు చేయలేదని ఎస్సీ, ఎస్టి, బీసీ, ముస్లిం మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని చెప్పి అమలు చేయలేదని, రాష్ట్ర విభజన చట్టంలోని పలు అంశాల అమలకు ఎలాంటి కృషి చేయలేదని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఈనెల 23వ తేదీ ఉదయం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. ప్రత్యేక హొద సాధన మర్చిపోయారని, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ సాధనకు ఎలాంటి కృషి జరగలేదని, కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ కోసం కృషి జరగలేదని, మామిడి, మిర్చి, పొగాకు పంటలకు గిట్టుబాటు ధరలు అందించడంలో వైఫల్యం చెందారని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత సంవత్సర కాలంగా వివిధ రకాల ఈవెంట్ లను నిర్వహిస్తూ ప్రజాధనాన్ని వందలాది కోట్ల రూపాయలు వృధా చేశారన్నారు. నిర్మాణంలో ఉన్న సాగునీటి పారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించక పోవడం వలన అవి నత్తనడకన నడుస్తున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్ల నుండి 41.15 తగ్గించడం వలన రాష్ట్ర ప్రజలు ఆశించిన ప్రయోజనాలు నెరవేరటం లేదని, ఫీజు రీయంబర్స్మెంట్ చెయ్యకపోవడం వలన వేలాదిమంది విద్యార్థులు నష్టపోతున్నారని అన్నారు. నియోజక వర్గాలలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు అవినీతి పరులుగా మారి ఇసుక, మద్యం, మైనింగ్ పోస్టింగ్ లలో ధనార్జన చేస్తున్నారన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ లో అత్యధికంగా ఉండడం వలన సామాన్యులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పోలీస్ యంత్రాంగం అధికారి పార్టీ నేతల ప్రైవేట్ సైన్యంగా మారి ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు . అభివృద్ధి వికేంద్రీకరణ వైపు ప్రాంతీయ అసమానతలను తగ్గించే వైపు కృషి జరగాలన్నారు.

# సీఎంఆర్ఎఫ్.. ఆరోగ్యానికి భరోసా

## రూ.2.80 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో అభివృద్ధి, సంక్షేమమే కాకుండా నిరుపేద కుటుంబాల ఆరోగ్యానికి కూడా భరోసాగా నిలుస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో రూ. 2.80 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. నగరంలోని ఆనంద్ పేట గంజిబజార్ కు చెందిన పఠాన్ రఫీకి కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురవడంతో ప్రైవేటు వైద్యశాలలో చికిత్స తీసుకున్నాడు. ఈ సమయంలో ఆయన కాలు తీసేయాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు రఫీ వైద్య ఖర్చుల కోసం అప్పులు చేశారు. అనంతరం ఈ విషయాన్ని ఎమ్మెల్యే నసీర్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారు. అదే విధంగా ఆర్టీసీ కాలనీకి చెందిన ఏమిరెడ్డి భారతి, 12వ వార్డుకు చెందిన సయ్యద్ షాబుద్దీన్ మూడేళ్ల చిన్నారి జువేరియా అనారోగ్యానికి గురి కావడంతో వారి కుటుంబ



సభ్యులు ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించారు. వీరు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వైద్యం కోసం అప్పుల పాలయ్యారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ ను సంప్రదించగా ఏమిరెడ్డి భారతికి రూ. 30 వేలు, సయ్యద్ జువేరియా రూ. 75 వేలు చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. ఈ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే నసీర్ అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచిన సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ కు రుణపడి ఉంటామని తెలిపారు.

# సచివాలయాల్లో సీనియర్ సిటిజన్ కార్డు దరఖాస్తుకు ఆహ్వానం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీనియర్ సిటిజన్లకు కార్డులు అందించే కార్యక్రమం చేపట్టింది. రాష్ట్రంలో 60 ఏళ్లు నిండిన వృద్ధులందరికీ డిజిటల్ కార్డులు అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో సీనియర్ సిటిజన్ కార్డు పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పటికే సచివాలయాల్లో ఆప్షన్ ఓపెన్ అయ్యిందని సిబ్బంది తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, ఆర్టీసీ బస్సుల్లో టికెట్ల రాయితీ సహా ఇతర సదుపాయాలను ఈ కార్డు ద్వారా పొందవచ్చు. ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేకుండా సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**దేశవ్యాప్తంగా చెల్లుబాటు**

సీనియర్ సిటిజన్ కార్డుతో దేశవ్యాప్తంగా ఎక్కడైనా ప్రభుత్వ సేవలను సులభంగా, వేగంగా పొందవచ్చు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందేందుకు ఈ కార్డు ఉపయోగపడుతుంది. సీనియర్ సిటిజన్ కార్డు లేనివారు గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు మీసేవ, ఇంటర్నెట్ కేంద్రాలలో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కార్డు ఉంటే ప్రభుత్వ గుర్తింపు పత్రాలు చూపాల్సిన అవసరం లేకుండానే ప్రయోజనాలను పొందవచ్చు. దేశవ్యాప్తంగా వివిధ రకాల సేవలు పొందేందుకు వీలుగా 60 ఏళ్లు దాటిన వారికి సీనియర్ సిటిజన్

**ఆప్షన్ ఓపెన్, కావాల్సిన పత్రాలివే**

కార్డులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయి. ఈ కార్డు ఉండే ప్రతిసారీ వయసు ధృవీకరణ పత్రాలు సమర్పించాల్సిన అవసరం ఉండదు. సీనియర్ సిటిజన్ కార్డు ద్వారా ఆ వ్యక్తి వయస్సు ఎంతో తెలుస్తోంది. ప్రతిసారీ ఆధార్ లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులు రుజువుగా చూపించాల్సిన అవసరం లేకుండా ఈ కార్డు ఉపయోగపడుతుంది. ఈ కార్డు ద్వారా ఆర్టీసీ బస్సుల్లో 25 శాతం రాయితీ కల్పిస్తారు. వృద్ధాప్యంలో కన్నబిడ్డల నిరాదరణకు గురైన వారికి, ఎవరూ లేని అనాథ వృద్ధులు ఆశ్రమాల్లో సేవలు పొందేందుకు సైతం సీనియర్ సిటిజన్ కార్డు ఉపయోగపడుతుంది. 60 ఏళ్లు దాటిన పురుషులు, 58 ఏళ్లు దాటిన మహిళలకు సీనియర్ సిటిజన్ కార్డును ప్రభుత్వం జారీ చేస్తుంది.

**సీనియర్ సిటిజన్ కార్డుకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి?**

సీనియర్ సిటిజన్ కార్డు కోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. అలాగే జిల్లా దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ కార్యాలయంలో కూడా అప్లై చేసుకోవచ్చు. ఇక్కడ దరఖాస్తు చేసుకున్న రోజే కార్డును ఇస్తారు. సచివాలయాల్లో అప్లై చేసుకున్న వారికి వారంలో కార్డు అందుతుంది. డిజిటల్ కార్డు దరఖాస్తుకు పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్ బుక్, బ్లడ్ గ్రూప్, ఆధార్ కార్డు హిస్టరీ, ఇతర ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలి.


**ప్రయోజనాలు**

సీనియర్ సిటిజన్ కార్డుతో ఆర్టీసీ బస్సుల్లో టికెట్‌లో 25 శాతం రాయితీ కల్పిస్తారు. అలాగే దూర ప్రాంతాల బస్సులు మినహా ఇతర ఆర్టీసీ సర్వీసులన్నింటిలో వృద్ధులకు రెండు సీట్లు రిజర్వ్ చేస్తారు. రైల్వే స్టేషన్లలో వృద్ధులకు ప్రత్యేకంగా టికెట్ కౌంటర్లు ఉంటాయి. అవసరమైన వారికి వీల్‌చైర్ సదుపాయం కల్పిస్తారు. 60 ఏళ్లు దాటిన వృద్ధులు, 45 ఏళ్లు పైగా వయసుండి ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళలు, గర్భిణిలకు లోయర్ బెర్త్‌ల రిజర్వేషన్ కేటాయింపులో ప్రాధాన్యత కల్పిస్తారు. ఈ కార్డు కలిగి ఉంటే కోర్టుల్లో కేసుల విచారణలోనూ ప్రాధాన్యత లభిస్తుంది. పాస్‌పోర్ట్ సేవా ఫీజుల్లో 10 శాతం రాయితీ, ఫిక్స్ డిపాజిట్లపై 0.5 శాతం అదనపు వడ్డీ, 80 ఏళ్లు దాటితే 1 శాతం వడ్డీ అదనంగా లభిస్తుంది. సీనియర్ సిటిజన్ కార్డులు ఉన్న వారి పన్ను మినహాయింపులు కూడా పొందవచ్చు. 60 ఏళ్లు పైబడితే 3 లక్షల వరకు 80 ఏళ్లు దాటితే 5 లక్షల వరకు పన్ను మినహాయింపు ఉంటుంది. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం తీసుకుంటే సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపు ఉంటుంది.

## నూజండ్ల మండలంలో దారుణం..

**వినుకొండ, మేజర్ న్యూస్ :**





నూజండ్ల మండలంలో దారుణం చోటు చేసుకుంది... మండలంలోని త్రిపురాపురం సమీపంలోని గుళ్లకమ్మ వాగు లో స్థానికులు మృత దేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గుళ్లకమ్మ లోంచి బయటకు తీసారు... అయితే యువకుడు ని చంపి, మృత దేహానికి బండరాయి కట్టి గుళ్లకమ్మ వాగు లో వేసినట్టు అనవాలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. మృతదేహం చేతిపై గతంలో కోసుకొన్న అనవాలు ఉన్నాయి... మృతుడు బులుగు, ఎరుపు నిలువు గీతల చొక్కా ధరించి ఉన్నాడని, మృతుని ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా ఉంటే సమాచారం తెలపాలని రూరల్ సీఐ ప్రభాకర్, ఐనవోలు ఎస్ఐ బీవీ.కృష్ణారావు తెలిపారు... ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎక్కడ చూసినా.. 'చిరు' విందులే!

(మొదటి పేజీ తరువాయి)

నుంచి వస్తున్న డిమాండ్‌కు అనుగుణంగా వాటిని ఆధునిక హంగులతో తీర్చిదిద్దుతున్నారు. టాప్ బ్రాండ్స్ కూడా ఈ వ్యాపారం మీద దృష్టి పెట్టడంతో తినేవారికి నాణ్యమైన సేవలు అందుతున్నాయి.

**పలావు.. పెరుగన్నం...**

కొవిడ్ తర్వాత ఆహారపుటలవాట్లలో మార్పులు అనివార్యమయ్యాయి. చిరుధాన్యాల వినియోగం బాగా పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో మిల్లెట్స్ హోటళ్లు, రెస్టారెంట్లు, ఫుడ్ స్టాళ్లు పెద్దఎత్తున పుట్టుకొచ్చాయి. హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తిచేసిన పి.నర్సింగ్ విశాఖలో 'మన అరకు మిల్లెట్స్ అండ్ మోర్' పేరుతో రెస్టారెంట్ నడుపుతున్నారు. అంతకుముందు తెలుగు రాష్ట్రాల్లోని అరకు, పాడేరు, విజయవాడ, నిజామాబాద్, ఆదిలాబాద్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి చిరుధాన్యాల గురించి తెలుసుకున్నారు. అనంతరం వాటితో వంటల తయారీపై శిక్షణ తీసుకొని రంగంలోకి దిగారు. అరికెలు, రాగులు, జొన్నలతో ఇడ్లీ, కొర్రలతో దోసెలు చేస్తున్నారు. కొత్తలో రోజుకు 50 మంది రావడం గగనమయ్యేది. క్రమేణా వినియోగదారులు పెరిగారు. మధ్యాహ్న భోజనంలో చిరుధాన్యాల సాంబరన్నం, పెరుగన్నం, పలావు కావాలని అడగడంతో త్వరలోనే ప్రారంభించాలని చూస్తున్నారు. ప్రయోగాత్మకంగా కొర్రలు, జొన్నలు, ఊదలతో చద్దన్నం తీసుకురావాలని చూస్తున్నారు. గుంటూరుకు చెందిన సుధీర్ 'వాసెనపోలి' పేరుతో విశాఖలో చిరుధాన్యాలతో చేస్తున్న ఆవిరి కుడు ములకు ఎంతో పేరుంది. అన్ని రకాల ఇడ్లీలను అడ్డాకుల్లో ఉంచి ఆవిరి మీద ఉడికిస్తారు. పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు విశాఖ వచ్చిన ప్రతిసారీ అక్కడి నుంచి ఇడ్లీలు ప్రత్యేకంగా తెప్పించుకొని తింటారు.

**కోరినన్ని రుచులు..**

ఇప్పుడు చాలాచోట్ల మిల్లెట్స్‌తో యువత, పిల్లల కోసం పిజ్జా, బర్గర్లు ప్రత్యేకంగా తయారు చేస్తున్నారు. కొన్నిచోట్ల బిర్యానీ, ఫ్రైడ్ రైస్ అమ్ముతున్నారు. కొర్రలతో వడలు, రాగులతో కోవా, సజ్జలతో పొంగలి, హల్వా, పాయసం చేస్తున్నారు. చికెన్ బిర్యానీని ప్రజలు ఇష్టంగా తింటున్నారు. వీటితో వ్యాధినిరోధకశక్తి పెరగడం, మూత్ర, జీర్ణసంబంధ వ్యాధులు దరిచేరవని తెలియడంతో ఎక్కువమంది ఆసక్తిచూపుతున్నారు.

## డబుల్ ఇంజిన్ సర్కారు ఎలా ఉంటుందో చూపించాం

(మొదటి పేజీ తరువాయి)

అస్తవ్యస్థం చేశారు. వాటిని సరిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. 213 అన్న క్యాంటీన్ల ద్వారా రూ. 5కే భోజనం పెడుతున్నాం. విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ. 11,400 కోట్లు సాయం చేసింది. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తాం. పోలవరం ప్రాజెక్టుకు రూ. 12,500 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ పనులు జరుగుతున్నాయి. 'తల్లికి వందనం' హామీని పూర్తిగా నిలబెట్టుకున్నాం. అడ్మిషన్లు పూర్తయ్యాక ఒకటో తరగతి, ఇంటర్ విద్యార్థులకూ ఇస్తాం.

**12.2 శాతం వృద్ధిరేటు సాధించాం**

90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు ఇస్తున్నాం. సౌరశక్తి ఉత్పత్తి, వినియోగంపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. ఆదరణ కింద ఎస్సీలు, బీసీలకు అండగా ఉన్నాం. హంద్రీనీవాకు ఒకే ఏడాది రూ. 3,800 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పర్యాటకానికి పరిశ్రమ హోదా కల్పించాం. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో నియోజకవర్గానికో కేంద్రం ఏర్పాటు చేస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక ఆంత్రపెన్యూర్ రావాలి. అనేక కష్టాలున్నా.. 12.2 శాతం వృద్ధి రేటు సాధించాం. విజయవాడ, విశాఖ మెట్రోలకు అనుమతులు వస్తున్నాయి. మద్యం, ఇసుక విధానాలు కొత్తవి తెచ్చాం. ముందుకొచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చాం.

**ముఠా తగాదాలు తుదముట్టించాం**

రాయలసీమలో ముఠా తగాదాలు తుదముట్టించాం. వైకాపా హయాంలో గంజాయిని పెంచి పోషించారు. మేం వచ్చాక గంజాయి పంటను పూర్తిగా నిర్మూలించాం. గంజాయి పండించినా, అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవు. రాజకీయ ముసుగులో నేరాలు చేయాలంటే నావద్ద కుదరవు. మేం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు తీర్చాం. సమస్యలు అధిగమించేలా కార్యాచరణ తయారు చేస్తున్నాం. ప్రభుత్వ నిర్ణయాలను అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో అమలు చేయాలి. కొత్త రోడ్లు వేశాం. పాడైన రోడ్లకు మరమ్మతులు చేశాం. వచ్చే మూడేళ్లలో అమరావతిని ఒక స్థాయికి తీసుకెళ్తాం. ప్రారంభోత్సవానికి మళ్లీ మూడేళ్లలో రావాలని ప్రధాని మోదీని కోరాం.

**బనకచర్లతో ఇబ్బందేం లేదు**

గోదావరి మిగులు జలాలు రెండు రాష్ట్రాలూ వాడుకోవచ్చు. ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి. ఎంతగా వాడుకున్న 200 టీఎంసీలు మాత్రమే వాడుకోగలం. బనకచర్ల వద్ద ఎవరికీ ఇబ్బంది లేదు. గోదావరి జలాల వినియోగంతో 2 రాష్ట్రాలు బాగుపడతాయి. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తాం. కోస్తాంధ్రను ఆక్వా కల్చర్ హబ్‌గా మారుస్తాం. ప్రజలపై ధరల భారం పడకుండా ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తాం.

**పి-4ను ఉద్యమ స్ఫూర్తితో తీసుకెళ్లాలి**

సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ధనవంతుడు ఇంకా ధనికుడు అవుతున్నాడు. పేదవాడు ఇంకా పేదరికంలోకి వెళ్తున్నాడు. మనతో పుట్టినవాళ్లు ఇంకా పేదరికంలోనే ఉన్నారు. సమాజం అండతోపైకి వచ్చినవారు తిరిగి సమాజానికి ఇవ్వాలి. బిల్‌గేట్స్ తన సంపదలో 99శాతం తిరిగి సమాజానికి ఇస్తున్నారు. సరైన సమయంలో సరైన సాయం చేస్తే.. అనేక మంది పైకి వస్తారు. పి-4ను ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నా. ఈ కార్యక్రమంలో ధనికులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు భాగస్వాములు కావాలి. రూ. 9.34 లక్షల విలువైన ఎంవోయూలు చేశాం. కంపెనీలు వస్తే లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. పెట్టుబడిదారులకు వివిధ రకాల రాయితీలు ఇస్తున్నాం. వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.

**స్వర్ణాంధ్ర-2047 కోసం యంత్రాంగం సిద్ధం**

స్వర్ణాంధ్ర-2047 అమలు కోసం యంత్రాంగం సిద్ధం చేశాం. ఏపీలో ప్రస్తుతం తలసరి ఆదాయం రూ. 2.6 లక్షలు ఉంది. 2047 నాటికి మన తలసరి ఆదాయం రూ. 55 లక్షలు కావాలి. యోగా డేను ఘనంగా నిర్వహించుకున్నాం. ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకుంటే మన పనులు కూడా ఆ దిశగా ఉంటాయి. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లో జనాభా బాగా పెరుగుతోంది. మిగతా రాష్ట్రాల్లో పెరగడం లేదు. పిల్లలు భారం కాకూడదు.. వాళ్లను ఆస్తిగా పరిగణించాలి. ఇవాళ ఎక్కడ చూసినా చిన్న కుటుంబాలే కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి రూ. 7 లక్షల కోట్ల జీఎస్‌డీపీ తగ్గింది. ఒకసారి జీఎస్‌డీపీ పెరిగితే నిరంతరం రెవెన్యూ పెరుగుతుంది. 2029 నాటికి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ బాగా పెరగాలి.

**ఇదే జోరు కొనసాగిద్దాం**

మారిన ఆహార అలవాట్లను పరిశీలించి పంటలు పండించాలి. ప్రకృతి సేద్యం ద్వారా పండించిన వాటికి మంచి ధర వస్తోంది. నియోజకవర్గాల అభివృద్ధికి ఎమ్మెల్యేలు, ఎంపీలు కృషి చేయాలి. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయుల్లో ప్రణాళికలు ఉండాలి. ప్రజాప్రతినిధులంతా పని చేయాల్సిందే.. తప్పించుకోవడం సాధ్యం కాదు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 503 సేవలు అందిస్తున్నాం. త్వరలోనే 703కి పెంచుతాం. ఇప్పుడు చేయాల్సింది హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్. ఈ ఏడాది చేసిన పనులను మరో నాలుగేళ్లు కొనసాగిద్దాం. మనిషికి తనకున్న శక్తిసామర్థ్యాలపై అనుమానం ఉంటుంది. కానీ, తెలివితేటలను ఆచరణలో పెడితేనే అద్భుతాలు జరుగుతాయి" అని చంద్రబాబు అన్నారు.

## కాలువ ఇలా నీరు పారేదెలా?



పెదకాకాని మేజర్ న్యూస్ : కొన్ని లక్షల మందికి మంచినీరు పొలాలకు సాగునీరు అందించే గుంటూరు ఛానల్ కాలువ గుర్రపు డెక్కతో నిండిపోయింది తక్షణమే గుర్రపు డెక్కను తొలగించాలని మరికొన్ని చోట్ల కాలువ కట్టలు తెగిపోయాయి వెంటనే కాలవ కట్టలు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది లాకులు తుప్పు పట్టి శిథిలావస్థకు చేరాయి వాటిని పున నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉంది సంబంధిత శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు కొన్ని లక్షల మందికి మంచి నీరు పొలాలకు సాగునీరు అందించే గుంటూరు ఛానల్ కాలువ గుర్రపు డెక్కతో పుడుకుపోయిందని తక్షణమే గుర్రపు డెక్క తొలగించాలని కాలువ కట్టలు అనేక చోట కోతకు గురి అయినాయని కాల్వ కట్టలు మర మత్తులు చేయాలని పెదకాకాని నుండి గోళ్ళమూడి వెళ్లే రోడ్డు కాలువ లాకులు తుప్పు పట్టి నిర్వహణ సరిలేక శిథిలావస్థకు చేరాయని లాకులు మరమత్తులు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు

## జీవో నెంబర్ 5ను సవరించాలని సచివాలయ ఉద్యోగులు వినతి పత్రాలు అందజేత



గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలోని వార్డు సచివాలయ ఉద్యోగులు సోమవారం (గ్రీవెన్స్) లో భాగంగా కలెక్టర్ మరియు కమిషనర్ మరియు ఆర్. డి.ఎం.ఏ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 5 లోని సొంత మండలాలు అనే నిబంధనను తీసివేయాలని, వెబ్ కౌన్సిలింగ్ ద్వారా పారదర్శకంగా బదిలీలు జరపాలని అంతర్ జిల్లాల బదిలీలకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాము. ప్రమోషన్ తో కూడిన బదిలీలు చేపట్టాలని కోరుచున్నాము.సొంత మండలాల ప్రాతిపదికగా కాకుండా, యుఎల్‌బిలోని వార్డును 4 ప్రాతిపదికగా భావించాలని, అలాగే గ్రామాలలో పంచాయతీని ప్రాతిపదికగా తీసుకోవాలని కోరుతున్నాము. స్పష్టమైన సర్వీస్ రూల్స్ ను రూపొందించిన తర్వాతనే బదిలీలు చేపట్టవలసిందిగా కోరుచున్నాము. మిగులు ఉద్యోగులను సీనియారిటీ ఆధారంగా వివిధ శాఖల్లోనికి బదిలీ చేయవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో గుంటూరు వార్డు సచివాలయ ఉద్యోగులు ధనలక్ష్మి ,అనురాధ, అబ్దుల్ రజాక్ ,మధు, రామకృష్ణ, రాజకుమార్, బుల్లయ్య ,కృష్ణవేణి ,వినీల ,నాగేశ్వరరావు, హరికృష్ణ ,మహేష్ ,రమేష్,మరియు ఇతర సచివాలయ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని అధికారులకు వారి యొక్క సమస్యలను వినతిపత్రం ద్వారా అందజేయడం జరిగిందని తెలిపారు.

## రేపు ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల గుంటూరు రాక



తెనాలి, మేజర్ న్యూస్ : ఏపీసీసీ ప్రెసిడెంట్ షర్మిల రెడ్డి గుంటూరు కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కి విచ్చేయు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు విరివిగా పాల్గొనాలని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు కోరారు. స్థానిక మారిస్ పేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన షర్మిల పర్యటన వివరాలను వెల్లడించారు. షర్మిల రాకను పురస్కరించుకుని తెనాలి నుండి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో గుంటూరు తరలివెళ్లనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శేఖర్, టౌన్ ఉపాధ్యక్షుడు గుర్రపు ద్వారక శ్రీనివాస్, తెనాలి మండల ప్రెసిడెంట్ కర్రపూడి బుల్లియ్య, పెనుగొండ శివకుమార్, భీమా రమేష్, స్టీవెన్ బాబు, అయ్యప్ప, కె.కోటేశ్వరావు, సుబ్బారావు, కార్తీక్, వీరస్వామి, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కేసుల వేళ జగన్ కీలక నిర్ణయం..!

- ఉక్కిరి బిక్కిరి చేస్తున్న కేసులు
- సింగయ్య మృతి కేసులో ఎ2గా జగన్
- రేపు పార్టీ ముఖ్య నేతలతో సమావేశం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో
ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం కొత్త నిర్ణయాలను అమలు చేస్తోంది. రాజకీయంగానూ రూటు మార్చింది. జగన్ ను రాజకీయంగ ఉక్కిరి బిక్కిరి చేసేలా కొత్త కార్యాచరణ తో ముందుకు వెళ్తోంది. అటు మాజీ సీఎం జగన్ సైతం కూటమిని టార్గెట్ చేస్తున్నారు. తాజాగా సింగయ్య మరణం విషయంలో కొత్త అంశాలు తెర మీదకు వస్తున్నాయి. జగన్ తో పాటుగా పార్టీ ముఖ్య నేతల పైనా కేసు నమోదైంది. ఈ సమయంలోనే జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. జగన్ పై కేసుతో ఏపీలో కొత్త రాజకీయం కనిపిస్తోంది. జగన్ పల్నాడు పర్యటన నుంచి కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. జగన్ పర్యటన సమయంలో కార్యకర్తలు ప్రదర్శించిన వివాదాస్పద ఫ్లెక్సీలు, జగన్ కామెంట్స్ పైన సీఎం చంద్రబాబుతో సహా టీడీపీ నేతలు ఫైర్ అయ్యారు. ప్లకార్డులు ప్రదర్శించిన వారిని అరెస్ట్ చేసారు. ఇక.. అదే పర్యటన సమయంలో మరణించిన సింగయ్య జగన్ కారు కింద పడి ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో జగన్ ను చేర్చటం తో ఈ వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. జగన్ ను ఏ-2గా నమోదు చేయగా, పార్టీ నేతలు వైవీ పేర్ని, రజనీ పైన కేసు నమోదు చేసారు. దీంతో, తాజా పరిణామాల పైన జగన్ పార్టీ ముఖ్య నేతలతో చర్చించారు. కీలక భేటీకి నిర్ణయించారు.



**పార్టీ నేతలకు పిలుపు**

ఈ కేసులు.. టీడీపీ చేస్తున్న ప్రచారం తో జగన్ అలర్ట్ అయ్యారు. ఈ నెల 25న పార్టీ ముఖ్య నేతల సమావేశం ఏర్పాటు చేసారు. పీఏసీ సభ్యులు.. రీజనల్ కో ఆర్డినేటర్లు.. పార్టీ ముఖ్యులను తాడేపల్లి కి రావాల్సిందిగా సమాచారం ఇచ్చారు. జగన్ లక్ష్యంగా జరుగుతున్న రాజకీయం వేళ కొత్త వ్యూహంతో జగన్ ముందుకు వెళ్లాలని భావిస్తున్నారు. దీని పైన పార్టీ ముఖ్య నేతల సమావేశంలో జగన్ దిశా నిర్దేశం చేయనున్నారు. ఉద్దేశ పూర్వకంగా తన పైన ప్రచారం చేస్తున్నారనే అభి ప్రాయం తో జగన్ ఉన్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. జగన్ పర్యటనలకు బ్రేక్ వేసేందుకే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారనేది వైసీపీ నేతల వాదన. కాగా.. ఇక, జగన్ జూలై 8వ తేదీన వైఎస్సార్ జన్మదినం నాడు జగన్ ఇడుపుల పాయ వెళ్లనున్నారు. ఆ రోజు నుంచే జిల్లాల పర్యటన లు ప్రారంభించాలని జగన్ భావిస్తున్నట్లు పార్టీ నేతల సమాచారం.

**జగన్ కీలక నిర్ణయం**

ఏడాది కాలం పూర్తి కావటంతో ప్రభుత్వ వైఫల్యాల ను ఇక ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమాయత్తం కావాలని జగన్ డిసైడ్ అయ్యారు. ఇందు కోసం సమస్యల పైన ప్రాంతాల వారీగా నిరసన కార్యక్రమాల నిర్వహణ పైన ఈ సమావేశంలో చర్చించనున్నారు. జిల్లా స్థాయిలోనూ సమస్యల పైన పోరు బాట నిర్వహించేలా పూర్తి సమాచారంతో రావాలని ప్రాంతీయ సమన్వయకర్తలకు పార్టీ కార్యాల నుంచి సమాచారం ఇచ్చారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే నిరసనల్లో జగన్ సైతం మూడు ప్రాంతా నూ మూడు కార్యక్రమాలకు రూప కల్పన చేస్తున్నారు. వరుస కేసులు.. రాజకీయ విమర్శల వేళ ఇక ప్రజల్లోనూ ఉంటూ తిప్పి కొట్టే వ్యూహంతో జగన్ ఉన్నట్లు పార్టీ సీనియర్లు చెబుతున్నారు. దీంతో ,ఇటు జగన్ పైన కేసు.. అటు పార్టీ నేతలతో జగన్ కీలక సమావేశం వేళ ఎటువంటి నిర్ణయాలు జరుగుతాయనేది ఉత్కంఠగా మారుతోంది.

# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ

పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ : ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 100 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు.శావల్యాపురం మండలం చిన్న కంచర్ల కు చెందిన మదమంచి చంద్రబాబు 2022వ సంవత్సరంలో వ్యవసాయ పనుల నిమిత్తం వినుకొండ మహేంద్ర షోరూం నందు మహేంద్ర 475 ట్రాక్టర్ ను కొనుగోలు చేసినట్టు, 2024 డిసెంబర్ నెలలో ఫిర్యాది స్నేహితుడైన జిల్లెళ్ళమూడి సురేష్ ఫిర్యాదు వద్దకు వచ్చి ట్రాక్టర్ అవసరం ఉన్నది ఒక నెల రోజుల తర్వాత తిరిగి ఇస్తాను అని చెప్పటంతో ఫిర్యాదికి ఆ సమయంలో పని లేకపోవడం వలన ట్రాక్టర్ ఇచ్చినట్టు, 2025 వ సంవత్సరం సంక్రాంతి తర్వాత ట్రాక్టర్ అవసరం అని ఫిర్యాదు తెలుపగా ఒక వారం తర్వాత ఇస్తానని చెప్పినట్లు ఆ తర్వాత ఎన్ని సార్లు ఫోన్ చేసినా రెండు రోజుల్లో నేనే తీసుకు వస్తాను అని చెప్పి ఆ తర్వాత నుండి ఫోన్ తీయడం మానేసినట్లు దీంతో అనుమానం వచ్చిన ఫిర్యాదు వారి స్నేహితుడి స్వగ్రామమైన మొలకలూరు వెళ్లి వారి తండ్రిని అడగగా "నా కుమారుడు ఎక్కడికో వెళ్ళాడు తెలియదు వాడికి నాకు ఎటువంటి సంబంధం లేదని తెలిపినట్లు", ఆ తర్వాత ఫిర్యాదు ఆరా తీయగా సురేష్ హిందూపురానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న జి.మాదుగులపల్లి వద్ద బొగ్గుల వ్యాపారం చేస్తున్నట్లు తెలిసి ఫైనాన్స్ కంపెనీకి చెందిన ప్రతినిధిని మధ్యవర్తులైన సేవలు చెందిన వేనిగండ్ల ఆంజనేయులు మొదుగుల వెంకట్రావు తీసుకొని జి.మాదుగులపల్లి వెళ్లగా సురేష్ మరియు అతని ట్రాక్టర్ అక్కడే ఉండటం ఫిర్యాదు గమనించి మా ట్రాక్టర్ మాకు చెప్పకుండా ఇక్కడికి ఎందుకు తీసుకువచ్చావు మా ట్రాక్టర్ మాకు ఇవ్వు అని అడగగా ట్రాక్టర్ మీకు ఇవ్వను, ఏమి చేసుకుంటారో చేసుకోండి అని దుర్భాషలాడి అతని బొగ్గుల బట్టీలో పనిచేస్తున్న వారు ఫిర్యాది మరియు వారితో పాటు వచ్చిన వారిపై దాడి చేసి కారు అద్దాలు పగలగొట్టడం జరిగింది. కావున సురేష్ పై మరియు వారి మనుషులపై చట్టపరమైన తీసుకోవలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాది అర్జీ ఇవ్వడం జరిగింది. నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం గ్రామానికి చెందిన కందిమల్ల శ్రీనివాసరావు 27.02.2021 వ తేదీన అదే గ్రామానికి చెందిన కావూరి రామాంజనేయులు అను అతనికి 10,65,000/- అప్పుగా ఇచ్చినట్లు, ది.10.08.2022 వ తేదీన కావూరు రామాంజనేయులు మరణించినట్లు, తదుపరి వారి కుమారులైన సునీల్ మరియు రామాంజనేయులు అన్న అయిన మల్లికార్జున రావు (తాతపూడి గ్రామ నివాసి) ని అడుగగా డబ్బులు ఇస్తామని ఒప్పుకొని ప్రస్తుతం డబ్బులు ఇవ్వకుండా దిక్కున చోట చెప్పుకో, మీకు చేతనైనది చేసుకో అంటూ బెదిరించినట్లు కావున నమ్మించి మోసగించి కాలమారెడ్డి అయ్యేవరకు మంచి మాటలు చెప్పి కాలపరిమితి చేరిన తదుపరి ఫిర్యాదుని బెదిరింపు లకు పాల్పడుతున్న మల్లికార్జునలపై తగు చర్యలు తీసుకొని వలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇచ్చారు. రాజుపాలెం మండలం ఇనుమెట్ల గ్రామంలోని నాగమ్మ మహిళా గ్రూపు సభ్యులు యూనియన్ బ్యాంక్ నందు 10,00,000/- రూపాయలు ది.20.10.2020 వ తేదీన వారి యానిమేటర్ అయిన మస్తాన్ వలి లోన్ ఇప్పించినట్లు, సదరు యానిమేటర్ అయిన మస్తాన్ వలి యూనియన్ బ్యాంక్ రాజుపాలెం నుండి నకిరేకల్ లోని జీడీసీసీ బ్యాంకుకు వారి అకౌంట్ లు మార్చినట్లు, దాని గురించి అడగగా సదరు లోన్ గురించి నేను చూసుకుంటాను నాకు కట్టండి అని చెప్పి యూనియన్ బ్యాంక్ లోన్ డబ్బులను మస్తాన్ వలి ఫిర్యాదుల వద్ద నుండి తీసుకున్నట్లు, కొంత డబ్బులు పొదుపు డబ్బుల నుండి జమా వేసి తదుపరి మస్తాన్ వలి మీ లోన్ అయిపోయింది మీకు ఇబ్బంది లేదు అని చెప్పినట్లు, కానీ ఇప్పుడు రాజుపాలెం యూనియన్ బ్యాంకు వారు ఇంకా 5,50,000/- రూపాయలు లోన్ కట్టాలని ఐదు సంవత్సరముల కాలం నుండి ఇప్పటివరకు తెలియపరచకుండా ఇప్పుడు డబ్బులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నందుకు గాను మస్తాన్ వలి ని అడగగా అతను మీ లోన్ డబ్బులు కట్టి వేశాను అని సమాధానం చెబుతున్నట్లు కావున వారికి తగిన న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామానికి చెందిన బత్తుల నాగేశ్వరరావు వద్ద నుండి షేక్ జిలాని మరియు మహబూబ్ సుభాని అనువారు జిల్లా సర్వేయర్ అని చెప్పి ఇళ్ల పట్టాలు ఇస్తామని నకిలీ సంతకాలు పెట్టి జిరాక్స్ కాపీలు ఇచ్చినట్లు, దానికి గాను డబ్బులు తిరిగి ఇవ్వమని అడగగా మా అబ్బాయి ఎస్ఐ అని భయభ్రాంతులకు గురి చేస్తున్నందుకు గాను తగిన న్యాయం కొరకు ఈ రోజు ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. పిడుగురాళ్ల పట్టణానికి చెందిన పుత్తూరు వరలక్ష్మి గత కొన్ని సంవత్సరాలుగా పిడుగురాళ్లలోని బ్రహ్మానంద రెడ్డి కాలనీలో నివసిస్తున్నట్లు, 12వ వార్డు లో వారికి గల తుమ్మలచెరువు బజారులో వీరి ఇంటి ముందు గల ఐదు అడుగుల బజారును కుంభ ఏడుకొండలు అను అతను నాలుగు అడుగుల గోడను పెట్టి ఇబ్బంది పెడుతున్నట్లు, దారికి అడ్డంగా ఉందని గోడను పగలగొట్టమని అడగగా వారు ఫిర్యాదుని తిట్టి కొట్టినట్లు మరియు చంపుతామని బెదిరించినట్లు, ఈ సమస్య పరిష్కారం కొరకు పిడుగురాళ్ల మున్సిపాలిటీ వారికి ఫిర్యాదు చేసినను ఎవరూ పట్టించుకోక పోవడంతో తనకు న్యాయం చేయవలసిందిగా ఎస్పీకి అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీసు సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.



# వైద్య రంగంలో కొత్త శకానికి నాంది

**జేఎన్‌టీయూ కాకినాడ ప్రొఫెసర్ వి.గోపాల కృష్ణ**

**విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ప్రారంభమైన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం**





**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** మెడికల్ రంగంలో ఆధునిక పదార్థాల వాడకం ద్వారా కృత్రిమ అవయవాలు, డెంటల్ ఇంప్లాంట్లు, బోన్ ప్లేట్స్ వంటి వాటిని శరీరానికి అనుకూలంగా తయారు చేయడం ఇప్పుడు సాధ్యమవుతోందని జేఎన్‌టీయూ కాకినాడ ప్రొఫెసర్ వి.గోపాల కృష్ణ అన్నారు. బయోకంపాటబుల్ పదార్థాలు శరీరంలో తిరస్కరణ లేకుండా పనిచేయడం వల్ల వైద్య రంగంలో ఇది ఒక కొత్త శకానికి నాంది అని పేర్కొన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి లోని విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్‌టీయూ కాకినాడ వారి సౌజన్యంతో "అడ్వాన్సెస్ ఇన్ మెటీరియల్స్ అండ్ మ్యానుఫాక్చరింగ్ ప్రాసెస్" అనే అంశంపై ఐదు రోజులపాటు నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేఎన్‌టీయూ కాకినాడ ప్రొఫెసర్ వి.గోపాల కృష్ణ మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో ఖచ్చితత్వంతో కూడిన వస్తు తయారీ అనేది వైమానిక, ఖగోళ పరిశోధనల్లో ఎంతో అవసరమన్నారు. సాంప్రదాయ తయారితో పాటు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, రోబోటిక్స్ మరియు 3డీ ప్రింటింగ్ సహకారంతో మ్యానుఫాక్చరింగ్‌ను అతివేగంగా మరియు ఖచ్చితత్వంగా చేయవచ్చని పేర్కొన్నారు. ఆటోమొబైల్ రంగమైన వాహనాల తయారీ సంస్థలు ప్రస్తుతం తేలికపాటి కానీ బలమైన పదార్థాలు వంటి పదార్థాలను వాడడం ద్వారా ఇంధన వినియోగాన్ని తగ్గించడమే కాక, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించే దిశగా పనిచేస్తున్నాయని తెలియజేసారు. ఏరోస్పేస్ రంగంలో అధిక బలం, తక్కువ బరువు కలిగిన పదార్థాలకు అత్యధిక ప్రాధాన్యత ఉంటుందని, టిటానియం, కార్బన్ ఫైబర్ వంటి పదార్థాలు విమానాల శరీర భాగాలను నిర్మించడంలో వాడుతున్నారని తెలిపారు. దీనివల్ల విమానాల సమర్థత పెరిగి, ఇంధన వినియోగం తగ్గుతుందన్నారు. అంతేకాకుండా, ఈ పదార్థాలు తక్కువ భద్రతా రిస్కుతో ఎక్కువ మైలేజ్ కలిగిన విమాన ప్రయాణాలను అందుబాటులోకి తెస్తున్నాయన్నారు. నానోపదార్థాల ఆధారంగా తయారవుతున్న నూతన బ్యాటరీలు, ఫ్లెక్సిబుల్ స్క్రీన్లు, స్మార్ట్ సెన్సర్లు తదితరాలు టెక్నాలజీని మరింత వేగవంతం చేస్తున్నాయన్నారు. ఇవి చిన్న పరిమాణంలో ఎక్కువ పనితీరును అందించ గలుగుతున్నాయి వెల్లడించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ 40 మందికి పైగా విద్యావేత్తలు మరియు పరిశోధకులు ఈ ఎఫ్‌డీపీ కార్యక్రమానికి హాజరయ్యి మెషీన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, న్యూరల్ నెట్వర్క్ వంటి ఆధునిక అంశాలు, మెటీరియల్స్ మరియు మాన్యుఫాక్చరింగ్ రంగాలలో ఏవిధంగా ఉపయోగించ వచ్చో తర్ఫీదు తీసుకుంటారని పేర్కొనారు. ఈ యొక్క నైపుణ్యాలను ఉపయోగించి ప్రాజెక్టలు, పరిశోధనలు, చేయవచ్చునని తెలియజేసారు. అంతేకాకుండా వాటి గురించి విద్యార్థులకు వివరించడం ద్వారా వారికి కూడా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ కాకినాడ నుంచి కోఆర్డినేటర్, ఏపీఎంఈ డాక్టర్ ఎం.మధుసూధన ప్రసాద్, విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టక్ కే. ఫణీంద్ర కుమార్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# నిరసన ప్రదర్శన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంగా ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువత మరియు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో "యువత పోరు" కార్యక్రమం నిర్వహించి బకాయిలను తక్షణమే చెల్లించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలను వెంటనే కల్పించాలని లేనిపక్షంలో ప్రతి నిరుద్యోగ యువకుడికి 3000 రూపాయల నిరుద్యోగ భృతిని వెంటనే ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా నరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త పూనూరు గౌతమ్ రెడ్డి, నరసరావుపేట నియోజకవర్గం గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కాసు మహేష్ రెడ్డి,పలనాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు కందుల శ్రీకాంత్ రెడ్డి మరియు పల్నాడు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు గుజ్జర్లపూడి ఆకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గం సమన్వయకర్త పూనూరు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ శాంతియుతంగా యువత పోరు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడం అమానుషమని, 4200 కోట్లు బకాయిలను పెట్టిన ఈ కూటమి ప్రభుత్వం తక్షణమే బకాయిలను చెల్లించాలని, ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మేరకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని, లేనిపక్షంలో వెంటనే ప్రతినిరుద్యోగికి 3000 రూపాయల నిరుద్యోగ భృతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత విభాగం ఆధ్వర్యంలో ఈరోజు జరిగిన యువత పోరు నిరసన కార్యక్రమంలో శాంతియుతంగా నిరసన చేపడుతున్న అమాయకులైన విద్యార్థులపై నరసరావుపేట పోలీసులు అమానుషంగా లాఠీచార్జి చేయడం జరిగిందని, ముందస్తు వ్యూహం ప్రకారమే లాఠీలు, కర్రలను తెచ్చుకున్న పోలీసులు విద్యార్థులపై పాశవికంగాదాడి చేశారని, ఈ దాడిలో అనేక మంది విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి అని ,వారందరూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందుతున్నారని నరసరావుపేటలో పోలీసు వ్యవస్థ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచిందని, విద్యార్థులు చికిత్స పొందుతున్న ఆస్పత్రుల ద్వారా విద్యార్థులపై దాడి చేసిన పోలీసులపై కేసులు పెట్టడం జరుగుతుందని, అదేవిధంగా హ్యూమన్ రైట్స్ కమిషన్కు కూడా వెళ్లడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు, యువత పోరు నిరసన ప్రదర్శన అనుమతి కోరుతూ పర్మిషన్ కోసం లెటర్ పెట్టడం జరిగిందని, 50 మందిని మాత్రమే కలెక్టర్ దగ్గరికి వెళ్ళటానికి అనుమతిస్తామని చెప్పిన పోలీసులు 50 మందిని లోపలికి పంపించి, బారికెట్ల అవతల శాంతియుతంగా నిలుచున్న విద్యార్థులపై లాఠీలు, కర్రలతో దాడి చేయడం అమానుషమని, కూటమి ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకే ఈ రకంగా విద్యార్థులపై పోలీసులు దాడి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి సత్తెనపల్లి నియోజకవర్గ రెంటపాళ్ళగ్రామ పర్యటనలో పోలీసులు రోజుకో విధంగా మాట్లాడుతున్నారని, జగన్మోహన్ రెడ్డి పర్యటనలో యాక్సిడెంట్లో ఒక వ్యక్తి మృతి చెందాడని చెబుతున్నారని, అయితే ఎక్కడైనా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగితే ఆక్సిడెంట్ కేసు కింద 304 ఏ కేసు పెట్టాలని, కానీ 304 బి కేసు పెట్టి అనుమానపు హత్య కేసు కింద నమోదు చేస్తున్నారని, వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముద్దాయి కింద చేర్చారని, ఇది దారుణమని, ఎక్కడైనా యాక్సిడెంట్ జరిగితే కారు డ్రైవర్ మీద కేసు పెడతారని కానీ కారులో ప్రయాణిస్తున్న వారందరి మీద కేసులు పెట్టడం విడ్డూరమని, కేవలం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పైన కుట్రపూరితంగానే ఈ రకంగా చేస్తున్నారని, శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులపై లాఠీ జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ లాఠీచార్జి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అర్హులకు పక్కా ఇల్లు కట్టిస్తాం

**వార్డుల్లో ఎమ్మెల్యే నసీర్ విస్తృత పర్యటన**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



"వానొస్తే ఎక్కడ తలదాచుకోవాలో తెలియడం లేదు.. ఎండకు, వానకు ఈ కొద్దిగా ఉన్న బొంగు కర్రలే కిందే తలదాచుకుంటున్నాం. తింటానికి తిండే సరిగాలేనోళ్లం. ఇల్లు కట్టుకునే స్థోమత లేక ఈ కూలిపోయిన ఇంటిలోనే కాలం వెళ్లదీస్తున్నామయ్యా .. మీరే ఆదుకోవాలి" అంటూ గుంటూరు నగరంలోని రామిరెడ్డి తోట ఒకటో అడ్డరోడ్డుకు చెందిన బాజీ ఎమ్మెల్యే నసీర్ వద్ద మొరపెట్టుకున్నారు. వార్డుల పర్యటనల్లో భాగంగా సోమవారం ఉదయం ఎమ్మెల్యే నసీర్ స్థానిక నాయకులు, అధికారులతో కలిసి రామిరెడ్డి తోట ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా బాజి ఇల్లు కేవలం బొంగు కర్రలతో ఉండటంతో అక్కడకు వెళ్లి కుటుంబ సభ్యులను పలకరించారు. దీంతో ఆ కుటుంబ సభ్యుల తమకు నిలువ నీడ లేదని, మీరే ఆదుకోవాలని ఆవేదనతో ఎమ్మెల్యే నసీర్ కు తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులను పిలిచి బాజీ కుటుంబానికి ఇల్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధైర్యపడొద్దని, నీడ కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో అర్హులందరికీ పక్కా ఇళ్లు నిర్మిస్తామని స్పష్టం చేశారు. అనంతరం రామిరెడ్డి తోటలోని ప్రజలతో మాట్లాడారు. స్థానిక సమస్యలపై వారి నుంచి వివరాలు సేకరించారు. శానిటేషన్, రోడ్లకు సంబంధించిన సమస్యలను ఎక్కువ తెలియజేయడంతో వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రాంతాల్లో ప్రతి రోజూ పర్యటిస్తున్నామని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలంది స్తున్నామని తెలిపారు. వార్డుల్లో మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ప్రజలు సహకారం అందించాలని కోరారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** కొల్లిపర మండలం వల్లభాపురం గ్రామంలో వేధింపులకు గురై బలవన్మరణం చెందిన చప్పిడి సంధ్యారాణి కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని కుల నిర్మూలన పోరాట సమితి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తెనాలిలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిన్ పీఎస్ నాయకులు మాట్లాడుతూ సంధ్య బలవన్మరణ మృతి కేసులో భర్త, అత్తమామలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై 304(బి) సెక్షన్ క్రింద కేసు దర్యాప్తు చేయాలన్నారు. అనంతరం సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందించారు.

## ఫిర్యాదులను చట్ట పరిధిలో పరిష్కరించాలి : ఎస్పి



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను చట్టపరిధిలో మాత్రమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా ఫిర్యాదులు – పరిష్కారాల వ్యవస్థ కార్యక్రమం" జరిగినది. ప్రజల నుచి ఎస్పీ ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదులను స్వీకరించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధుల ఫిర్యాదుల పట్ల దృష్టి సారించి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో తగిన న్యాయం అందించాలని ఆదేశించారు.

కార్యక్రమంలో అదనపు ఎస్పీ(ఏఆర్) ఏ.హనుమంతు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, నేర విభాగం డిఎస్పి శివాజీ, సీ ఐ బిలాలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యండి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని సిపిఐ కార్యాలయం నందు సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ సమావేశమునకు రెంటాల కుమారి అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ పొన్నూరు నియోజకవర్గ ఏఐటీయూసీ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లా ఉన్నాయని నాలుగు లేబర్ కోర్సును వెంటనే రద్దు చేయాలని, శతాబ్దాల కాలం క్రిందట ప్రపంచవ్యాప్తంగా పోరాడి సాధించుకున్న రోజుకు ఎనిమిది గంటలు పని చేసే విధానాన్ని కూటమి ప్రభుత్వం 10 గంటలు పనిచేయాలని ఆమోదించిన పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, 33 మంది యువజన విద్యార్థుల బలిదానాలతో సాధించుకున్న ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయకుండా నిలువరించాలని ఉక్కు పరిశ్రమను సైల్ లో కలిపి గనులు కేటాయించి పరిశ్రమకు పూర్వవైభవం వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే పోస్టల్ ఎల్ఐసి ఓడరేవులను ప్రైవేటుపరం చేసి బడా వ్యాపారవేత్తలకు దారాతత్వం చేసే ఆలోచనను విరమించుకోవాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునః ప్రారంభించాలని స్వయంకృషితో ఆటో రంగాన్ని పరిశ్రమగా గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు కల్పించి ఈ చలనాలు రద్దు చేయాలని, పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 21000 ఇవ్వాలని జీవో నెంబర్ 132. 142. 680 అమలు చేయడంతో పాటు టెండర్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలనే తదితర డిమాండ్ల సాధన కొరకు జులై 9న జరిగే సమ్మెలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు భవన నిర్మాణ కార్మికులు ఆటో కార్మికులు పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు కోటిపల్లి సత్యనారాయణ వి శివయ్య గుంటూరు జిల్లా అగ్రిగోల్డ్ బాధితుల సంఘం కార్యదర్శి కేతినేని అగస్టీన్ నీలాంబరం రామిశెట్టి శ్రీనివాసరావు బొట్టు శ్రీనివాసరావు ఆర్దల కృష్ణ తదితరులు పాల్గొన్నారు .

## ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదల ఇళ్లను రెగ్యులర్ చేయాలి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో నిరుపేదలు 5వ సచివాలయంలో ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదల ఇండ్లను రెగ్యులర్ చేయాలని ఇండ్ల స్థలాల అర్జీలు సచివాలయం వెల్ఫేర్ కార్యదర్శి కి ఇచ్చారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ భూముల్లో ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పేదల కాలనీలు సుందరయ్య కాలనీ స్వర్ణ పూరి కాలనీ శ్రీ లక్ష్మీ దుర్గ శివ కాలనీ ఎన్టీఆర్ కాలనీ వడ్డెర కాలనీ జాన్ హార్స్ ఫర్ కాలనీ తదితర కాలనీలలో నివాసం ఉంటున్న పేదల పేరుతో జీవో నెంబర్ 30 ప్రకారం రెగ్యులర్ చేయాలని అన్నారు దీర్ఘకాలికంగా అనేకసార్లు ప్రభుత్వ అధికారులకుఅర్జీలు పెట్టి ప్రభుత్వం కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలాగా తిరిగినా అధికారులు సమస్యలు పరిష్కారం చేయటం లేదని గత ప్రభుత్వం ఊర్లు ఊర్లు నిర్మిస్తున్నాం అని చెప్పి ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న వారికి ఇంటి పట్టా ఇవ్వలేదని ఎన్నికల ముందు అందరికీ ఇండ్ల పట్టాలిస్తాం మౌలిక వసతులు డ్రైనేజీ త్రాగునీరు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంవత్సరం దాటిన ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని తక్షణమే ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు రెగ్యులర్ చేయాలని జీవో నెంబర్ 30ప్రకారం రిజిస్ట్రేషన్చేయాలని రోడ్లు డ్రైనేజీ తాగునీరు మౌలిక వసతులు కల్పించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బురదగుంట సాంబయ్య కోటిపల్లి సత్యనారాయణ సంకురి నీలాంబరం సుందరయ్య కాలనీ వాసులు షేక్ మీరావలి పూర్ణకంటి నాగమణి జెట్టి రాజలక్ష్మి షేక్ మస్తానమ్మ ఎం వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు

# తప్పుడు రిజిస్ట్రేషన్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వ అధికారులు పనిచేయాలి



**గుంటూరు, రూరల్ మేజర్న్యూస్ :** పాత గుంటూరు బాలాజీ నగర్కు చెందిన కుర్ర వెంకటరావు సుబ్బారావు కుమారుడు కుర్ర చంద్రమౌళి కి చెందిన స్థలాన్ని తన సోదరుడు కుర్ర గాంధీ తప్పుడు రిజిస్ట్రేషన్ నెంబర్లు వేసి వేరే వారికి రిజిస్ట్రేషన్ చేస్తున్నారని దీనిపై జిల్లా కలెక్టర్ కి సోమవారం స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆలా సీత లక్ష్మి ఎర్రిబోయిన సుజాత చావని రత్నకుమారి తెలియజేశారు. మా తండ్రిచే నాకు వచ్చిన ఆస్తి డాక్యుమెంట్ నెంబర్ 2343/1938 డి :నెంబర్ 590 లో 120 గజాల స్థలం ను మా అన్న తప్పుడు రిజిస్ట్రేషన్ నెంబర్ లు వేసి వేరే వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేస్తున్నారని దీనిపై ప్రభుత్వం ఆఫీసులు చుట్టూ ఎన్నిసార్లు తిరిగి ఫిర్యాదు చేసినా కనీసం ప్రభుత్వా అధికారులు స్పందించకపోగా దీనిని తప్పుదోవ పట్టిస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు జిపిఏ పత్రాలను చూపించి జిల్లా రిజిస్టర్ ను బురిడి కొట్టించి వేరే వ్యక్తులకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తప్పుడు రిజిస్ట్రేషన్ చేస్తున్నారని దీనిపై ప్రశ్నించిన మాపై దౌర్జన్యం తిరుగుతున్నారని ఈ నేపథ్యంలో జిల్లా ప్రభుత్వ అధికారులు దీనిపై స్పందించి వెంటనే చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. అంతేకాకుండా గుంటూరు రిజిస్ట్రేషన్ సంబంధించిన స్థల డాక్యుమెంట్లను నరసరావుపేటలో రిజిస్ట్రేషన్ చేయించి తప్పుడు పత్రాలు సృష్టించారని మా తండ్రి చేత వచ్చిన ఆస్తిని మేము వేరే వ్యక్తులకు విక్రయం చేయడం జరిగిందని స్థలాన్ని స్వాధీనం చేసుకోకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ వారిని ఇబ్బంది పెడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని దీనిపై జిల్లా ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి తప్పుడు డాక్యుమెంట్ నెంబర్లు వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ “మార్గం” ఆదర్శం

**నూజెండ్ల మేజర్ న్యూస్ :** జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ నడిపించిన బాటలో బీజేపీ పయనిస్తుందని, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ బీజేపీని స్థాపించడంతో నేడు దేశంలో సురక్షిత పాలనను బీజేపీ ప్రభుత్వం అందిస్తుందని బిజెపి మండల అధ్యక్షులు పగడాల లక్ష్మీనారాయణ అన్నారు.జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మండలంలోని అయినవోలు గ్రామం నందు మండల బిజెపి అధ్యక్షులు పగడాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను లక్ష్మీనారాయణ స్మరించుకున్నారు. శ్యామ్ప్రసాద్ ముఖర్జీ గురించి వివరించారు.కాశ్మీర్ కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఎన్నో పోరాటాలు చేశారన్నారు. దేశవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన గొప్పవ్యక్తి ముఖర్జీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు ఎండ్లూరి వీరయ్య బిజెపి నాయకులు కార్యకర్తలు ఆలా సత్యనారాయణ, ఏటుకూరి శ్రీనివాసరావు, మాలపాటి శివశంకర్, కామిశెట్టి గాలయ్య వేముల యల్లమంద తదితరులు పాల్గొన్నారు.



## భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ

సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : స్థానిక వెంగళ్రెడ్డి నగర్ భవిత కేంద్రంలో ప్రతి సోమవారం ఫిజియోథెరపి క్యాంపు జరుగుతుందని డాక్టర్ కె.ుమారి తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ ఫిజియోథెరపీ క్యాంపునకు సత్తెనపల్లి మండలంలోని రూరల్, మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ డాక్టర్ మాట్లాడుతూ పిల్లలను ప్రతి సోమవారం జరిగేటటువంటి ఫిజియోథెరపీ క్యాంపు కు తీసుకొని వారికి ఉన్న లోపాలను పోగొట్టుకోవటానికి మా సేవలను వినియోగించుకోవలసిందిగా కోరారు. అంతేకాకుండా మండల పరిధిలో ఉన్నటువంటి ఫిజియో థెరపీ ,వినికిడి లోపము, ఆటిజం, ఏడి హెచ్డి మొదలైనటువంటి ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు భవితా కేంద్రం యొక్క సేవలను వినియోగించుకోవలసిందిగా కోరడమైనది. ఈ క్యాంపులో భవిత కేంద్రం రిసోర్స్ టీచర్స్ ఏవి శ్రీనివాస్, విజయ్ కుమారి టీచర్ ,ఎంపీపీ ఎస్ వి ఆర్ నగర్ హెచ్ఎం బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్, పిల్లల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ భవిత సెంటర్ సేవల గురించి తెలుసుకోవాలంటే ఏ వి శ్రీనివాస్ (ఐ ఇ ఆర్ పి) 8985900919 నంబర్ కి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలని కోరారు.







# శ్రీ మహంకాళి అమ్మవారి హుండీ ఆదాయం 20,67,441 రూపాయలు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం నందు భక్తుల సమర్పించబడిన హుండీ కానుకలను సోమవారం లెక్కించగా 20,67,441 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కే. సునీల్ కుమార్ తెలిపారు. హుండీ కానుకులను దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సిహెచ్. వెంకట శ్రీనివాసులు ,ట్రస్ట్ దేవ భక్తుని రంగప్రసాద్, దేవస్థాన సిబ్బంది, అర్చక స్వాములు, స్వచ్ఛంద సేవా సంస్థలు, భక్తులు, హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనగా ఆదాయం సమకూరినట్లు మహంకాళి అమ్మవారి ఆలయ ఈవో కె.సునీల్ కుమార్ తెలిపారు.

# ప్రజలు మెచ్చి.. ఇచ్చిన మంచి ప్రభుత్వం

## సుపరిపాలనలో తొలి అడుగు సభలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలు కూటమి ప్రభుత్వంగా ఏర్పడిన ఏడాది కాలంలో తన పనితీరుతో అన్ని వర్గాల ప్రజల విశ్వాసాన్ని పొందాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం అమరావతి లో జరిగిన సూపరిపాలనలో తొలిఅడుగు సభ లో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొనటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సాగించిన పాలన విమర్శకుల ప్రశంసలు అందుకుందని అన్నారు. ఈ చర్యలు రాబోయే కాలంలో మరింత సుస్థిరతకు మార్గం చూపుతాయనటంలో ఎటువంటి సందేహం లేదని, ప్రజల కోసం తీసుకున్న సంక్షేమ చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రత్యేకతను అపాదించుకున్నాయన్నారు. సంక్షేమం, వ్యవసాయం, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు సామాజిక న్యాయం కోసం కృషి చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందన్నారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి చర్యలు రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపాయని, ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయం ప్రజల సంక్షేమానికి దోహదపడేలా ఉండటమే కాకుండా, వారి జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకురావడంలో విజయవంతమైందన్నారు.




ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అనేక పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు.

**రైతుల సంక్షేమానికి పెద్దపీట**

దేశానికి వెన్నెముక రైతన్న అన్న విషయాన్ని గుర్తెరిగిన సీఎం చంద్రబాబు నాయిడు రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకున్నారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. రైతుల కోసం అనేక పథకాలు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన రూ.1,674 కోట్ల ధాన్యం బకాయిలను చెల్లించడం ద్వారా రైతులకు భరోసా ఇచ్చామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 55,57,525 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, మొత్తం 8,50,342 మంది రైతులకు రూ.13,584 కోట్ల ధాన్యం కొనుగోలు సాయం అందించడం జరిగిందన్నారు. ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1674 కోట్ల రూపాయలను కూడా అధికారంలోకి వచ్చిన రెండు నెలలో కూటమి ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతుల అభివృద్ధికి 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలను పంపిణీ చేశామని, పాడి రైతుల కోసం రూ.2 లక్షల సబ్సిడీతో పాడి షెడ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించామన్నారు. మత్స్యకారులకు ఉపాధిని దెబ్బతీసే 217 జీవో ను రద్దు చేసి , మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం కింద రూ. 259 కోట్ల రూపాయలు అందచేశామని, మామిడి పంటకు ప్రభుత్వం కేజీకి 4 రూపాయలు సబ్సిడీ, కోకో పంట కేజీ కి 50 రూపాయల సబ్సిడీ ని అందచేసి రైతులకు వెన్నంటే నిలబడ్డామని తెలిపారు. మార్కెఫెడ్ ఆధ్వర్యంలో నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మన కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పటం సగర్వంగా ఉందన్నారు. ఇప్పటికే తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి 15000 రూపాయల చొప్పున నగదును జమ చేశాం. కొద్ది రోజుల్లో రైతుల ఖాతాల్లో సుఖీభవ నగదు పడనుంది, రైతు సంక్షేమమే మా అభిమతని అన్నారు. మహిళలకు ఆగస్టు 15 నుండి ఉచిత బస్ సర్వీసులు ప్రారంభమవుతాయని, ఎన్నికల హామీలో ఇచ్చిన ప్రతి హామీని సీఎం చంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు.

# ఎమ్మెల్యే షేక్ నజీంను సత్కరించిన జన జర్నలిస్ట్ సంఘం

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ నవ్యాంధ్ర ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌ని ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మెల్యే కార్యాలయం లో ఆయనను సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికీ అందేలాగా కృషి చేయాలని సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే స్పందించి నియోజకవర్గ ప్రజలకు పెన్షన్ పథకాల అందిస్తామని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టు సమస్యలు, ఇళ్ల స్థలాల కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జన రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వరరావు, జన జర్నలిస్ట్ సంగం నాయకులు లక్కి రెడ్డి శ్రీనివాసరావు, హుదాయ్ రాజు, మన్సుర్ వలి, ప్రకాష్ రావు, బ్రమ్మయ్య, అనీల్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలతో సతమతమవుతున్న ఇమ్మి కాలేజీ నర్సింగ్ విద్యార్థులు

ఫిరంగిపురం, మేజర్ న్యూస్ : స్థానిక ఇమ్మి నర్సింగ్ కాలేజి విద్యార్థులు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈమేరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు స్థానిక తహశీల్దార్‌కు సోమవారం వినతి సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ కుమార్ మాట్లాడుతూ కళాశాలలో వివిధ ప్రాంతాల నుండి విద్యార్థిని విద్యార్థులు నానా అవస్థల పడుతున్నారని, మానసికంగా ఒత్తిళ్లకు గురవుతున్నామని తెలిపారు. కళాశాలలో సరైన ఉపాధ్యాయులు లేరని, ప్రాథమిక అవసరాలకు, మౌలిక వసతులు లేవని, తాగునీరు, భోజనం, టాయిలెట్స్, మురుగునీరు బయటకు వెళ్లే సదుపాయాలు కరెంటు సౌకర్యం లేవని వివరించారు. హాస్టల్ ఫీజు మొదట చెప్పిన దానికంటే ప్రతి నెలా ఒక్కొక్కరి నుండి 1500 రూపాయలు వసూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. హాజరు శాతం 75 కంటే తక్కువ ఉంటే కండిషన్ ఫీజు కింద 30 నుండి 50 వేల వరకు వసూలు చేస్తున్నారని, పరీక్షల సమయంలో హాల్ టికెట్స్ ఇవ్వకుండా మానసికంగా అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారని చెప్పారు. సెలవులు సమయంలో సొంత గ్రామాలకు వెళ్లి తిరిగి కాలేజీలో జాయిన్





అయ్యేటప్పుడు ఒక్కరోజు ఆలస్యం అయితే రోజుకి 500 చొప్పున వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్ చేసి చెప్పినా కూడా వినడం లేదని విమర్శించారు. విద్యార్థులతో ప్రయివేటు ఆస్పత్రులలో డ్యూటీ చేయించి వచ్చిన జీతం యాజమాన్యం తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులను చూడడానికి వచ్చిన తల్లిదండ్రు లను కూడా మాట్లాడడానికి వీలు లేకుండా చేస్తున్నారని సుదూర ప్రాంతాలు వేరువేరు ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని ఆడపిల్లలు తెలిపారు. కాలేజీలో విద్యార్థులు చేరేటప్పుడు చెప్పిన ఫీజులు వేరని ఇప్పుడు అదనంగా లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని విద్యార్థినీ విద్యార్థులు మీడియా వారి ముందు వాపోయారు. ఈ సమస్యలన్నిటిని వినతి పత్రం రూపంలో స్థానిక తహసీల్దార్ జయప్రదరావుకు విద్యార్థిని విద్యార్థులు అందించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చెప్పినటువంటి సమస్యలన్నింటిని కాలేజీ యాజమాన్యం, ప్రిన్సిపాల్ , మేనేజ్‌మెంట్ వారితో మాట్లాడి పరిష్కరిస్తానని తహశీల్దార్ తెలిపారు. ఫోనులో కాలేజీ యాజమాన్యం వారితో మాట్లాడి విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## ఇండియన్ బ్యాంకు అమరావతి జోన్‌లో మెగా స్వయం సహాయక సంఘాల పరపతి శిబిరాలు




**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:** స్వయం సహాయక సంఘాల ( ఎస్ హెచ్ జి) సాధికారత లక్ష్యంగా, ఇండియన్ బ్యాంక్ 23.06.2025 న అమరావతిలో మెగా ఎస్ హెచ్ జి క్రెడిట్ ఔట్రీచ్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్లోని అన్ని జోన్లైన అమరావతి, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం, తిరుపతి ద్వారా ఎస్ హెచ్ జి గ్రూపులకు మొత్తం రూ .900 కోట్ల మంజూరు మొత్తాన్ని ప్రకటించింది. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక బృంద సభ్యులు, స్థానిక కమ్యూనిటీ ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ మెగా స్వయం సహాయక బృంద ఔట్ రీచ్ క్యాంపెయిన్ కు ఇండియన్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివ్ బజరంగ్ సింగ్, ఫీల్డ్ జనరల్ మేనేజర్ (%రూా ఎ ూ%) శ్రీ ప్రణేష్ కుమార్ అధ్యక్షత వహించి, అమరావతి జోన్ జోనల్ మేనేజర్ ఎన్.గౌరీశంకరరావు, విజయవాడ జోన్ జోనల్ మేనేజర్ ఎం.రాజేష్, అమరావతి జోన్ డిప్యూటీ జోనల్ మేనేజర్ కస్తూరి కృష్ణమోహన్, ఎం.శేషగిరి రావు పాల్గొన్నారు. విజయవాడ జోన్ డిప్యూటీ జోనల్ మేనేజర్. ఆంధ్రప్రదేశ్ లోని ఇండియన్ బ్యాంక్ యొక్క అన్ని ఇతర జోనల్ కార్యాలయాల జోనల్ మేనేజర్లు మరియు డిప్యూటీ జోనల్ మేనేజర్లు వర్చువల్ గా పాల్గొన్నారు.

## జులై 4న గుంటూరు జిల్లా సర్వసభ్య సమావేశం

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జూలై 4వ తేదీన జరుగుతుందని సీఈవో జ్యోతిబసు తెలిపారు. సమావేశానికి ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షత వహిస్తారని చెప్పారు. ఉదయం 10:30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొంటారని తెలిపారు. మార్చి 29న జరగాల్సిన సర్వసభ్య సమావేశం వాయిదా పడిన విషయం తెలిసింది. ఈ మేరకు జూలై 4వ తేదీన ఈ సమావేశాన్ని తిరిగి నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జడ్పిటిసిలు అందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన అధ్యక్షులుగా శేషగిరిరావు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన అధ్యక్షులుగా ఎంఎఎం. కాలేజెస్ వ్యవస్థాపకులు మేదరమెట్ల శేషగిరి రావు ని ఏకగ్రీవంగా పల్నాడు జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోనడం జరిగినది. శుభాకాంక్షలు తో చేగు వెంకటేశ్వరరావు శ్రీ వాసవి మిత్ర మండలి అధ్యక్షులు, పల్నాడు జిల్లా కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా అధ్యక్షులు, పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** జూన్,23: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) వేదికలో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా జిల్లా నలుమూలలు నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను జిల్లా కలెక్టరు పి అరుణ్ బాబు స్వీకరించారు.జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 211 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటిజాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారంతీరు వుండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబంధిత శాఖకు పరిష్కారం కోసం పంపాలని అధికారులకు కలెక్టరు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి 263 ఫిర్యాదులు స్వీకరణ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు , లక్ష్మీ కుమారి, డిఆర్ఓ ఎన్.ఎస్.కే.ఖాజావలి ప్రజల నుండి 263 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటీషన్లను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువు లోపు నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి యు.నరసింహా రావు , జిల్లా ఉద్యాన శాఖాధికారి బి. రవీంద్ర , రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ జిల్లా రిజిస్ట్రార్ డి. శైలజ , ఐసీడీఎస్ పీడీ ప్రసూన , జిల్లా ఉపాధి కల్పనాధికారి దుర్గాబాయి , జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మీ , డిఎఫ్ఓ (టెరిటోరియల్ ) హిమ శైలజ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అమరావతిలో భూ కేటాయింపులపై మంత్రివర్గం కీలక నిర్ణయం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీలో అమరావతి రాజధాని నిర్మాణం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం సోమవారం కీలక నిర్ణయాలు తీసుకుంది. రాజధానిలో గతంలో పలు సంస్థలకు కేటాయించిన భూకేటాయింపుల్ని సమీక్షిస్తున్న మంత్రివర్గ ఉవసంఘం ఇవాళ పలు నిర్ణయాలు తీసుకుంది. ఇందులో గతంలో చేసిన భూకేటాయింపుల్ని కొనసాగించడం, మార్పులు చేర్పులు చేయడంతో పాటు ఇతర నిర్ణయాలు కూడా ఉన్నాయి. అమరావతిలో భూకేటాయింపుల కోసం ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉపసంఘం సోమవారం భేటీ అయింది. ఇందులో రాజధానిలో సంస్థలకు భూకేటాయింపులపై చర్చించారు. మంత్రులు నారాయణ, భరత్ తో పాటు ఇతర అధికారులు ఇందులో పాల్గొన్నారు. అలాగే జూమ్ ద్వారా మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ కూడా హాజరయ్యారు. ఈ భేటీలో 16 అంశాలకు గాను 12 అంశాల్ని ఆమోదించారు. 2014- 19 కాలంలో రాజధానిలో భూములు కేటాయించిన సంస్థల్లో నాలుగు సంస్థలకి వాటిని కొనసాగించారు. ఇందులో సీబీఐకి రెండు ఎకరాలు, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు రెండు ఎకరాలు, రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ కు ఎకరాలు, ఏపీ సహకార బ్యాంక్ లిమిటెడ్ కు ఐదు ఎకరాలను కొనసాగించాలని నిర్ణయించారు. అలాగే గెయిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అంబికా అగర్ బత్తీకి భూ కేటాయింపులు రద్దు చేశారు. మరోవైపు కొత్తగా ఆరు సంస్థలకు భూ కేటాయింపులు చేశారు. ఐటీ శాఖకు రెండు ఎకరాలు, ఏపీ గ్రామీణ బ్యాంక్ కు రెండు ఎకరాలు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు 0.4 ఎకరాలు, రాష్ట్ర నిఘా బ్యూరోకు అర ఎకరం, బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ కి మరో అర ఎకరం, బిజెపి పార్టీకి రెండు ఎకరాల చొప్పున కేటాయించారు. భూములు కేటాయించిన సంస్థలు టైమ్ లైన్ ప్రకారం నిర్మాణం చేయాలని డెడ్ లైన్ పెట్టారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం 130 సంస్థలకు 1270 ఎకరాలు ఇచ్చిందని, ఈ సంస్థల్లో కొంతమంది మాత్రమే నిర్మాణాలు చేపట్టారని, గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన మిగిలినవారు ఎవరు నిర్మాణాలకు ముందుకు రాలేదని మంత్రి నారాయణ తెలిపారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇ... పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

# దాతల దాతృత్వం మరువలేం







**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని. వెల్లడి
- పెద్ద పరిమిలో కమ్యూనిటీ హాళ్ళకు శంకుస్థాపన
- 2026 లో అందుబాటులోకి తెస్తాం

ప్రేమానురాగాలతోపెదపరిమి గ్రామంలో బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సూదనగుంట రాఘవేంద్ర ప్రసాద్ ఆయన సతీమణి కళ్యాణి ప్రసాద్ అందిస్తున్న సహకారం, చేయూత ఎనలేనిది కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సోమవారం తుళ్లూరు మండలం పెద్ద పరిమి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న కళ్యాణ మండపానికి ఆయన దాతలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో ఉండగా పగలు, రాత్రి తేడా లేకుండా ప్రజలకు వైద్యం చేసి, కష్టపడి సంపాదించుకున్న డబ్బులు నుంచి 43 శాతం ప్రభుత్వానికి పన్నులు చెల్లించి, మిగిలిన దానిలో నుంచి పెద్ద పరిమి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి విరాళంగా ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఇలా దానం ఇచ్చిన గొప్ప వ్యక్తులు ఆ పుణ్య దంపతులు అని కొనియాడారు. వారు అందించిన వాటిలో నుంచి తొమ్మిది కమ్యూనిటీ హాల్స్ నిర్వహించబోతుండగా, అందులో మూడు మన తాడికొండ నియోజకవర్గంలోని రావెల, పెదపరిమి, పొనుగుపాడు గ్రామాల్లో నిర్మించబోతున్నాం. అని కేంద్ర మంత్రి చెప్పారు. మన నియోజకవర్గంలో ఈ 3 ప్రాంతాలను ఎంపిక చేసి, సహకరించిన వ్యక్తి తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అని చెప్పారు. ఇక్కడ నిర్మించబోయే కమ్యూనిటీ హాలును సకల హంగులతో, సౌకర్యాలతో అందరికీ అందుబాటులో ఏర్పాటు చేయబోతున్నాం.కొంత మినిమం ఫీజును చెల్లిస్తూ కమ్యూనిటీ హాలు నిర్వహణ, కరెంటు బిల్లు నిమిత్తం ఇస్తూ ఉపయోగించుకునే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. నేడు రాష్ట్రం ఆర్థికంగా ఎంత సంక్లిష్ట పరిస్థితులలో ఉన్నదీ, ప్రతి ఒక్కరికి తెలిసిందే. అలాంటి పరిస్థితుల్లోనూ నెలకు రూ. 4 వేల పెన్షన్ ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్నారని చెప్పారు. ఇంటికి గ్యాస్ బండలు, దివ్యాంగులకు పెన్షన్లు ఇస్తున్న ఘనత ఆయనకే చెందుతుంది. ఇవన్నీ కాకుండా కేవలం ఇంట్లో కూర్చుని బటన్ నొక్కి, ప్రజలను మభ్యపెట్టి, అబద్ధాలు చెప్పితే ఓట్లు వేసేస్తారని భ్రమపడ్డ ముఖ్యమంత్రిగా జగన్ ప్రజలను ఇబ్బందుల పాలు చేశారని విమర్శించారు. ఎప్పుడైనా సరే ఇక్కడ రాష్ట్రంలో శిలా ఫలకాలు గాని, అభివృద్ధి గాని జరిగిందంటే అందులో మెజారిటీ శాతం టిడిపి హయాంలోనే జరిగింది అని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ఒక కమ్యూనిటీ హాల్ను నిర్మించాలంటే సులభంగా చేసియోచ్చని అందరు అనుకుంటూ ఉంటారు. నిధులు సహకరించాలి, స్థలం సేకరించాలి, దాతలను అభ్యర్థించాలి, హాలు నిర్మాణానికి డిజైన్లు చేయించాలి, ఇవన్నీటిని నిర్వహించడానికి కొంతమంది ఉద్యోగులను కేటాయించుకోవాలి, వీటిని మళ్లీ దగ్గరుండి ఎప్పటికప్పుడు పనులను పరిశీలించుకుంటూ ఉండాలని స్పష్టం చేశారు. ఇలా అందరూ సమిష్టిగా పనిచేస్తేనే ఒక కమ్యూనిటీ హాలు ఏర్పాటుకు రంగం సిద్ధమవుతుందని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలాన్నారు. ఆరోజు టెక్నాలజీని ఎలా ఉపయోగించాలో నేను చంద్రబాబు ని చూసి నేర్చుకున్నాను" అని ఏకంగా ప్రధానమంత్రి మోదీ బహిరంగంగా ప్రకటించారు అంటే బాబు ముందుచూపు దూరదృష్టి ఎంత స్పష్టంగా ఉంటుందో అర్థమవుతుందన్నారులి తెనాలికి వెళ్లి గంజాయి బ్యాచ్ ను పలకరించడం, ఆయన ప్రభుత్వంలో చనిపోయిన బెట్టింగ్ లో నష్టపోయి, సూసైడ్ చేసుకున్న వ్యక్తిని పలకరించడం జగన్ ఆలోచనలకు ప్రతిబింబంగా నిలుస్తుందని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. చనిపోయిన వారి ఇంటికి వెళ్లి చిరునవ్వులు చిందించే జగన్ ప్రజల కష్టాలను అర్థం చేసుకుంటారని ప్రజలు నమ్మడం లేదన్నారు. 2026, జనవరి కి ఈ కమ్యూనిటీ హాల్ను మీకు అందుబాటులో తీసుకొచ్చే బాధ్యత మేము తీసుకుంటామని మరొకసారి ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సూదనగుంట రాఘవేంద్ర ప్రసాద్ ఆయన సతీమణి కళ్యాణి ప్రసాద్ లకు సహృదయంతో అందజేసిన ఈ కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ దాతలు అందజేసిన నిధులతో గ్రామంలో ఒక కమ్యూనిటీ హాల్కు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ నియోజకవర్గంలో మొత్తం 3 హాల్లకు శంకుస్థాపన చేయడం నిజంగా ఆనందించదగ్గ విషయం అన్నారు. అరాచక పాలనను అంతం చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది ముగుస్తున్న క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం నేడు నిర్వహించుకుంటున్నామని చెప్పారు. సమాజంలో ఎప్పుడైనా ఏ అభివృద్ధి అయినా సరే ప్రతి ఒక్కరూ చేయి, చేయి కలిపితేనే సాధ్యమవుతుందన్నారు. బడుగు బలహీన వర్గాలను, పేదలను అభివృద్ధి పరచే క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన నిర్ణయమే పి - 4. అని చెప్పారు. అందులో భాగంగానే తమ ప్రాంతం కాకపోయినా సరే కేవలం కేంద్రమంత్రి పెమ్మసాని తో ఉన్న సత్సంబంధాల కారణంగా పార్లమెంటు పరిధిలో తొమ్మిది కమ్యూనిటీ హాళ్లను, అందులోనూ మూడింటిని మన నియోజకవర్గానికి రాఘవేంద్ర ప్రసాద్ అందించడం అందరూ హర్షించదగ్గ విషయం అన్నారు. మన పార్లమెంటు ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి, కమ్యూనిటీ హాల్స్, ఆర్ఓబి వంతెనలు, రహదారులు వంటి ఎన్నింటినో తీసుకురావడానికి పెమ్మసాని చేస్తున్న కృషి ఎన్నటికీ మరువలేమన్నారు. నా చిన్నతనాని కంటే ముందు నుంచి గుంటూరులోని శంకరు విలాస్ ప్రజల రాకపోకలకు ఇబ్బందులతో ట్రాఫిక్ సమస్యలతో ఉండేదన్నారు. దాదాపు 5 దశాబ్దాలకు పైగా ఉన్నాయి సమస్యను కేవలం ఒక్క సంవత్సరంలోనే పరిష్కరిస్తూ శంకర్ విలాస్ ఆర్వో బేని విస్తరిస్తూ అభివృద్ధి పరుస్తూ పెమసాని చేసిన కృషి ప్రతి ఒక్కరు నువ్వు ఫోన్ ఎత్తకపోతే నేను ఇంటి దగ్గర గుర్తించాలన్నారు. అలాగే గడ్డిపాడు, శ్యామల నగర్, సంజీవయ్య నగర్, పెద్దపలకలూరు, మంగళగిరి - నిడమర్రు ఇలా వరుసగా ఏడు ఆర్ఓబిలను తీసుకువచ్చిన ఘనత పెమ్మసాని కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్ , మండల పార్టీ టిడిపి అధ్యక్షులు ధనేకుల వెంకట సుబ్బారావు , తాడికొండ జనసేన కన్వీనర్ బేతపూడి విజయశేఖర్, అమరావతి జేఏసీ నాయకులు పువ్వాడ సుధాకర్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు పుట్టి రామ చంద్రరావు , నూతలపాటి రామారావు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య, మండల జనసేన అధ్యక్షులు నాగరాజు, తహసీల్దార్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ కాలనీల అభివృద్ధిపై వారంలోగా నివేదిక ఇవ్వాలి

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన హౌసింగ్ కాలనీల అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమావేశంలో, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి పనుల ప్రగతిని వివరించారు.జిల్లాలో పనుల తనిఖీ కోసం 18 బృందాలను ఏర్పాటు చేయగా, మొత్తం 741 పనుల్లో ఇప్పటివరకు 277 పనుల తనిఖీ మాత్రమే పూర్తయిందని, మిగిలిన 464 పనుల తనిఖీని వారంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తనిఖీలు పారదర్శకంగా నిర్వహించి, పూర్తయిన అన్ని పనులకు సంబంధించిన నివేదికను ఒక వారంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు సమర్పించాలని సూచించారు.ఈ సమావేశంలో జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ జే. ప్రభాకర్, తనిఖీ బృందాలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు

